# సిలుకు సీర

"మాంవా! ఈపండక్కైనా ఓసిలుకోక కొనిపెడుదూ మా మంచి మాంవా!"

"నోరు ముయ్యే. బొత్తిగా పసిబిడ్డవైపోతున్నావు. ఏంగుంది నీతో, ఏరోజు దబ్బు ఆరోజు కూటికి పాలంతం లేదు గాని నీకు సిలుకు సీర గావాల! సిలుకు సీర సోక్కే అదో గశే తక్కువ మవమొగానికి."

అనేసి వెళ్ళిపోతున్న వెంకడి దెస దిగులుగా చూస్తూ నిలబడిపోయింది సీత.

"రెండేళ్ళుగా పెళ్ళి వదగకి అడుగుతున్నాను మావా, ఇలాగే కబురుకొంటన్నవు వద్దాక." మధ్యాహ్నం అన్నం పెడుతూ మళ్ళీ అప్పని.

"ఇష్, కూడెట్టి ఏటే గోల?" విసుక్కున్నాడు.

"రెండేళ్ళుగా ఒక్కటంటే ఒక్క గుడ్డ ముక్క కొన్నావా? నిన్ను గాక మరెవర్ని అడుక్కుంటాను మావా నేను?"

"ఔనే. నిన్ను కట్టుకుని రెండేళ్లైంది. అప్పటిమంది ఇదే వస. నీ మొగుడేం మారాజనుకున్నావేటి?"

"ఓంలొబ్బో! అందరు మారాజులయ్యే కొంటున్నారేంటి? ఈ పక్క అప్పారావు పెళ్ళాం సూడు. ఎలా ఎగిరి పోతుందో! ఎన్ని సీరలు కడతది! ఎంత ముత్తాబు సేసుకుంటది! పెళ్ళి సిమా తెరదేపి- మూదేసి మార్లు సూస్తది. అవి సూస్తుంటే నేను ఎట్టమొగమేసుకు సూసాల్నో దే!"

"అదు సేసే ఎదవ పని సీకేం తెలుస్తదిలే, అదో బతుకేనా అద్దమైన గడ్డి కరవడం?"

"ఆ ఎదట గుడిసెలో మాద్రి పెళ్లాం సూడు. ఎప్పుడు సూసినా సిలకలా సింగారించుకోనే వుంటది. కొత్త కొత్త గుడ్డలు, సెక్కిలీపు కూడా తెచ్చాడంట మొన్న ఆడు దానికి. అవతైంది. బంగారం!" అంటున్న సీత కళ్ళల్లో ఎంతో ఆశ్చర్యం.

"అందుకే ఈ పొద్దు పోలీసులు పట్టుకెళ్ళారు. ఇంకా నీకు తెలదేటి? సీ-ఆదీ ఓ బతుకే? ఏడాదికి ఆర్నెల్లు జైల్లోనే వుంటాడు! పెళ్ళాం దారి పెళ్ళాదిదే."

"అవునులే............."

"మరి? ఎందుకే అన్నీ ఎరిగుండే ఆ ఎదవ ఉబలాటం? కడుపునిండా కూడుంటంది, కంటినిండా కునుకు పడతంది, సంతోషించు" అన్నాడు చెయ్యికడుక్కుని లేస్తూ.

"అబ్బో! ఆలికి కూడెట్టడం ఊరికుపకారమంట! పెద్ద సెబుతున్నాడు!"

అక్కసంతా ఖాళీ అన్నం గిన్నెపై చూపించింది ఎత్తి విసిరేస్తూ.

వెంకడికి కోపం వచ్చి కంఠం పెద్దది చేశాడు. "ఔనే, గొప్పనే! ఎందరెడతన్నారు ఆలికి కూడు? దానిసేత కూడ ఒంటిసాకిరీలు సేయించి తినేవోడొకడూ; తవ తాగొచ్చి తన్నే వోడింకోడూ! నాకేం తెల్వదు; నిన్ను సుకంగా సూసుకుంటున్నా, ఎందుకే ఆలబలబలబలు? ఏసుకో తలుపు. ఎల్తన్నా."

వెంకడు వెళ్ళిన దెసగానే చూస్తూ పరధ్యానంగా నిలబడిపోయింది సీత.

"ఏటట్ట నిలబడిపోనావ్?" అని దారిన పోతూ మంగి పలుకరించే వరకూ ఆ పరధ్యానం తగ్గనే లేదు.

"ఏడ బోతన్నావ్?" అని ఎదురు అడిగింది లేని నవ్వు తెచ్చుకుంటూ, మంగి కట్టిన చీరనూ చేతిలోని స్టీలు కేరియర్‌నూ ఎగాదిగా చూస్తూ వాటి విలువలు అంచనా వేసుకుంటూ.

"కొత్తేటి? రోజుండే తద్దినవే గంద, ఓలింగ్ కూలీ దొరికింది మళ్ళా."

"స్టీలు కేరేజి నీదేనా? ఎంతా?"

"ఆ" గర్వంగా అన్నది మంగి. "అపుడ్డొ వరుసగా ఆర్నెల్లు ఇస్కూలు కట్టడప్పనిలో కూలీకెల్లేను గంద, కొంత ఎనకేసుకోని రెండు కోకలూ, ఓ స్టీలుకంచం ఈ కేరేజి కొనుక్కున్నాను. ఎల్తాను మరి బయం ఒక్క నిమిసం ఆలీసెమైనా మా మేస్త్రీ గయ్యిమంటడు. సువ్వేదుట్టమంతురాలివి, సక్కంగ నీడ పట్టున కూకొని తింటున్నవు. నా మొగుడు నన్ను కూలికి పోని రోజున నన్ను పిదక దంతడు!"

అంటూనే వెళ్ళిపోయింది మంగి.

"ఓలబ్బో! సిలుకోక గట్టి, సున్నొ జడేసుకోని పువ్వులు పెట్టుకోని, స్టీలు కేరేజి జూపుకొంటా, తన్నిమించినోలే లేరని యిరగబడి పోతావుంది ఆ మంగి. రోజూ కూలి దొరుకుతా వుందట ఆదీ ఆగిర! అన్నది రాత్రి మగనికి అన్నంపెట్టి ప్రక్కన కూర్చుని.

"కష్టపడి తెచ్చుకొంటన్నది, ఆ గిరేంటి?" అన్నాడు వెంకడు.

"అయితే నేనూ ఎల్తాను పనిలోకి. నీ సంపాదన ఇంతే. ఎంత కష్టం జూపినా గొత్తతోక!"

"ఓసోస్, మా బయల్దేరింది కూలికి పెద్ద పనిగత్తె!"

"ఏం? యేటా ఎటకారం?" పౌరుషంగా అన్నది.

"లేకుంటే ఏటే? ఇంట్లో పడుండి వారానికి సగంరోజులు మూలుగులు, సోపాలూ, సీబతుక్కి ఇగ ఎండలో కూలి కష్టం జేసినావా- కాపరవే గోవింద!"

సాల్లే, అడ్డం పడమాక, నన్ను సంపాదించనీ, నాగ్గావలసినయి నే కొనుక్కుంటా."

వెంకడు భోజనం ఆపి పరీక్షగా చూశాడు. సీత ముఖంలో పట్టుదలను చూసి కొంచం ఆశ్చర్యం చెందాడు.

"నువ్వు నిజంగనే అంటున్నావే సీతా?" అనడిగాడు మెల్లగా.

అంతకు అంతా తారస్థాయిలో ఉండు మన్నది పిసిగిపోయిన సీత కంఠం.

కౌసల్యాదేవి రామశాస్త్రి



"మల్లా యిందులో నిజ మొకటి, అబద్ధం ఒకటినా? సత్తెమే సెబుతున్నా. నానూ కూలి జేసుకోని అంతో యింతో పైకం దెస్తే నాలుగు గుడ్డముక్కలయా కొనుక్కుంటాం. మరింత మంచి కూడూ తింటాం. ఏమంటవు మావా? కాదనమాకు."

"ఎలాగో ఏడుప్పు. సెబితే యినే రకానివా? ఉన్నది సాలదు. యింకేదో కావాల నిన్నేదో పెద్దమ్మో పట్టినట్టుంది ఈమద్దెన"

చిరాకు పడిపోతూ భోజనం అయిందనిపించి పోయి నులక మంచం వాల్చుకు పడుకున్నాడు.

"ఛీ, కుక్కిమంచం, నడుం కాపుడి ఇర్లల్లే ఒంగిపోతంది. కుంత ఈ నులక బిగించటం రాదు గానీ కూలి కెల్తదట. కూలికి! పమల్లేక జనాలు ఏడస్తంటే దీని కోసం బాబుగార్లు పనిసిద్దం సేసి పెట్టారట"

"మాటలు మిగలమాక యీ సిరసిర లన్నీ యిపుడే! రేపు నే దెచ్చిన రూకలు కళ్ళజూశాక ఈ సిటసిటలిక యినబడవ్"

అంటూ తన ఆగ్రహానికి చిహ్నంగా పేలపీల చింకిచాప పరచుకు పడుకున్నది సీత.

"ఇంతోటి రూకలు ఏనాడైనా కళ్ళజూసి నావా మరి?" హేళనగా అనేసి అటుతిరిగి దుప్పటి ముసుగుదన్నాడు వెంకడు.

## 2

"ఉడుకుపిల్లెట్టలేదు, ఇంక వ్యాల్టికి నన్నీలే పోసుకో. నాపా ఇపుడే వస్త. కూలిపని కెల్లా."


అంటున్న సీతను తేపార జూచాడు ఎంకడు. బాగా అలవటు కొట్టవచ్చినట్టు కన్పిస్తోంది.

తలవిండా దుమ్ము. పిచ్చిలా రేగిపోయిన జుట్టు: మట్టితో కలిసిన చెమట ముఖంవిండా, ఒంటివిండా!

'ఇది యెప్పుడూ యిట్లావుండే నా సీతేనా?' పైకిమాత్రం తన భావం వ్యక్తీకరించక చిన్నినవ్వుతో, "నన్నీల్లే పోసు గుంటాలేవే. దానికే అంతెదివ్వాలా?" అంటూ నుడిసె వెనక్కు వెళిపోయాడు.

"అదేటి? నువ్వు తానం సెయ్యవా?" అన్నాడు తా స్నానం ముగించివచ్చి, వంట జేస్తూన్న సీతతో.

"ఇప్పుడెక్కడ? కూడొండాల, నీలు దెచ్చే ఓపికలేదిక నాకు,"




సీరసంగా వున్నది సీత స్వరం.

రెండు క్షణాలు కన్నార్పక జూచాడు వెంకడు. మెదలకుండా బయటకు వెళ్ళిపోయాడు.

ఆయిదు నిముషాల తర్వాత తిరిగి వచ్చాడు చేతిలో టీ గ్లాసుతో.

"ఇది తాగవే. ఏటి మరీ నీరసం అగపడ్తన్నావే?" అంటూ దగ్గర కూర్చున్నాడు.

ఆప్యాయంగా అడుగుతూ అందించుతున్న అతడిని ఆనందంగా మురిసెంగా చూచింది సీత.

'మావకి నేనంటే పేవే! ఒల్లమాలిన పేవ' అంటున్నాయి ఆమె కళ్లు.

"పని ఘంబరవేకాని అందుకుతగ్గ శక్తి కూడ వుండొద్దటే మాలోకమా? రెండు మూడుసార్లు టీ, టిపినూ పుచ్చుకోవాల!"

పక్కున నవ్వింది సీత.

"అంతా అక్కడే తినేత్తే ఇక మిగిలేదేటి?" అంటూ పమిటకొంగు విప్పి అపురూపంగా ఏడు రూపాయలు తీసి వెంకడి చేతిలో వుంచింది.

నీరసం స్థానే సీత ముఖంలో గర్వం చోటు చేసుకుంది.

జాలిగా చూచాడు ఆ అల్పసంతోషిని వెంకడు.

"బాగుంది, దాసుకో" తిరిగి సీత చేతిలో వుంచేశాడా డబ్బును.

"వుండనీ," అన్నది.

"ఎందుకూ? నువ్వేదాచు, ఇదిలేనప్పు డెట్టవున్నామో. ఇప్పుడూ అట్టనేవుందాం. ఈ డబ్బు కూడబెట్టి నువ్వు ఏటన్నా వస్తువు కొనుక్కుందుగాని!"

ఆ మాటలలో మార్దవం సీతను కరిగించేసింది. "ఎంత మంచోడివి మావా" అతడి భుజంపై వాలిపోయింది.

"అక్కడ ఇంకా ఆడోళ్ళున్నారు. ఆళ్ల మొగుళ్లు ఆళ్ళ డబ్బంతా లాగేసుకుంటారంట మావా. ఈళ్లు లచ్చ అటారాలాడి ఓ రెండ్రూపాయలు అతి కష్టంమీద దాసుకుంటారంట."

విని వూరుకున్నాడు వెంకడు.

అన్నం తింటూనే అలసటతో నిద్ర కొరిగిన భార్యనుచూచి నిస్సహాయంగా నిటూర్చాడు.

## 3

"ఏవే అట్టగుతున్నావు? జొరం వొచ్చిందా?"

ఆశ్చర్యంగానూ. ఆరాటంగానూ అడుగుతూ వచ్చి చెంత కూర్చున్న వెంకడిని చూచి మరింత ముసుగుదీసుకు పడుకుంది సీత.


"నీకీ కష్టపడటాలు కాతరాదే" అంటే యినుకోక ఇలాగై పోతన్నవు. యెంత దబ్బిత్తే మాత్తరం — పగలెల్లా సాకిరీ మాటలేటి?"

అంటూనే సీత నుదుటిపై చేయివేసి చూచాడు వెంకడు.

"జొరం లేదే! మరి తలనొప్పా?" అన్నాడు.

"నాకేటీ రోగం నేదు!"

విగ్గలుగా కోపంగా అంటూ లేచి కూర్చున సీతను ఆయోమయంగా




చూచాడు.

ఏడ్చి ఏడ్చి కళ్ళు ఉబ్బి. ముఖం వాచి వున్నది సీత.

"ఛీ, యెదవకూలీ, మానుకున్నను." అంది చీదిరించుకుంటూ.

"ఏటి కత?" అన్నాడు నింపాదిగా.

"ఆ- యెదవ మేస్త్రీగాడు- ఆడి చూపులూ, ఆడి సరసాలూ- యెముక లిరగబొడవా లన్పించింది."

వెంకడి ముఖం పౌరుషంతో జేవురించింది,

"ఏం, ఏ మైంది ఇవరంగ చెప్పవే!"

సీత కొంచం జంకింది.

"పత్తేకంగా సన్నేటి అనాదనుకో, నాలాగ వలుగు రాడ కూలీలునా రక్కడ. అందరూ వయసోళ్ళే. ... వా... సికాలు. ఒగచే యెకవక్కేలు ... మాట విసురుకోడవు. నాకు 'సీ' అన్పించి ... గరానవి చెప్పి సగంరోజు కూలీ వుచ్చుకోని మద్దే నమే వచ్చేసినాను."

చాలసేపు వెంకడేమీ మాట్లాడలేదు.

సీత ఆమాత్రం చెప్పడంచే సరికొంత ఒరిగి వుండాలి!

"యెంతో ఉబలాటంగా తన మాటను కాదని పనిలో కెళ్ళినది అంత సీకాకు పడి వదలుకొన్నదంచే సాలా అసయ్యం-బాద కలిగుండాలి?"

"ఊ. పెపంచకమే అట్టగుంది యెక్కడ సూసినా యిదే గొడవలు." అన్నాడు మెల్లగా.

"ఆడక్కా- మొక్కలన్నీ అలవాటై నోళ్ళకే గానీ నోరు మూసుకుని ఇంట్లో వుండవే బతికేవున్నాను నీ అవసరాలు తీర్చడానికి" అన్నాడు మళ్ళీ.

మర్నాడుదయం వెంకడు పనిలోనికి పోవటానికి తాయారయ్యాకకూడ సీత లేచే సూచనలు కనబడలేదు.

తట్టి లేపాడు.

"ఓరిబాబోయ్. యెంత ఎలుగొచ్చేసిందో?" కంగారు పడిపోతూ లేచింది సీత.

"అబ్బా." అనుకుంటూ కాళ్ళు చేతులూ సవరించుకున్నది.,

"ఒళ్ళంతా నొప్పులు, పచ్చిపుండులా గున్నది." అనుకుంటూ మళ్ళీ నాలుక్కరుచుకుంది. వెంకడు విని నవ్వుతాడేమోనని.

అతగాడు వినినే విన్నాడు.

"మరి మట్టితట్టలు, ఇటుక తట్టలూ మోయడం మాటలనుకున్నావా? యెందుకొచ్చిన కర్మే సీతా నీకిది?"

జాలీ, మందలింపూ, చీకాకూ కూడ వున్నాయి వెంకడి మాటలలో.

సీత ముఖం చిన్నబోయింది.

పర్వాలేదులే. కట్టంలేనిదే డబ్బెట్టా వత్తది కానీ .... .... ఆరోజు కారోజు పని అలవాటైపోతే ఏ బాదలేం వుండవు. .... .... అమ్మో మాటాడతా కూకుంచే కూడెప్పుడొండను? నీకెప్పుడు తేమ?"

భయం భయంగా చుట్టూ చూచింది.

"ఇంకిప్పుడేం వంటగానీ- నా కెలాగూ మా అయ్యగారింట ఏదో ఓటింది దొరుకుతాది. మరి నీమాటే సూసుకో, అక్కడే ఓ నాల్రూపాయలతో ఏదో కొనుక్కుతినేసేయి. రేత్రికి సుకంగా బువ్వొండుకుందాంలే."

ఇంత తేలికగా తన సమస్యకు పరిష్కారం చేసిన వెంకడిని ఆరాధనగా చూస్తూండిపోయింది సీత.

"నేనెల్తన్నాను. నువ్వుకూడ తొందరగా తెమిలి యెల్లుమరి."

"ఎతైనా- నామావ బలే మంచోడు.' అనుకుంది సీత మరోసారి.

"అంతెలె మావా. ఏదో బెమ పడ్డాననుకో..... మరియాద గలిల్లలో పనులై తే సేసుకోవచ్చు, సుకం."

"నోరు ముయ్యేసే, లోకం నీ తెల్సు? పద, సినిమాకి పోదాం.మా అయ్యోర్లింటికి బంధువులొచ్చారు. నాలుగు డబ్బులు దొరికినై నాకు."

సీత విచారం పోయి ముఖం కళకళలాడింది.

"ఇప్పుడే తయారౌతా."

కానీ సినేమా చూస్తూన్నత సేపూ సీత సంతోషంగా లేదు.

"ఈ సినిమాల్లో అమ్మాయిలు యెంతెంత మంచి కోకలు కట్టుగుంటార్సూ? ఇంత సిత్రంగా కండ్లు జిగేలు మనిపించేస్తె ఆ మిలమిలలూ, అరంగులూ, అద్దకాలూ! మరి ఓమామూలు కోకగుడ్డకే మాకెంత కట్టమో కొనడం!"

## 4

"ఏవే సీతా, ఇండ్లల్లో పను ... సుగుంటా నంటివి గదా. మా యజ...నుల ఇంటో సేత్తవేటి?"

"ఓ" యెగిరి గంతేసింది మొదట.

"ఇదిగో- నువ్వు వరావికాలు గానీ ఆస్టంలేదు గద!" అన్నది మటలా అనుమానంగా,

"ఛ, ఇప్పుడు పని మదెగా ఆపి ఈ ఏలకాని ఏలలో మరి నీకు చెప్పడానికే గద వచ్చిని."

"ఆరింటో తానామంది పనోళ్లున్నారు గద! ఇక నేనేటి సెయ్యాల!"

"యెందరున్నా యెవురి పని అలదే గానీ.... మవ్వొరా మరి."

"ఇంతకి పనేటో!"

"ఓస్, పోతా పోతా సెప్పుతుందాం

రాయే."

"పదు మరిగెతే,"

దారిలో చెప్పాడు వెంకడు,

"ఆరి గిన్నెలతోనే మని[షి] సెలవు పెట్టేసింది, ఏదో యిబ్బంది వచ్చి. ఆ మనిషొచ్చే వరకూ ఆ పని నీ[కే]."

"ఆ! ఇదీ బాగానే వుంది. గొప్పిం[టి]లోరు గద, మనిద్దరి తిండికీ లో[టుం]డదు, ఆ యమ్మగారు మంచి మంచి [సీ]రలు కూడా నాకిత్తారు." సీత కళ్ళు [ఆ]నందంగా మెరిసిపోసాగాయి.

"ప్ఛీ, యెదవ వాపురు [కొ]ట్టుతనం. అమ్మగార్ని గాని అడగమాక ఏమీ, అవలే కోపదారి మడిసి."

"మవ్వార్కా- ఎంద[ు]క్కోపం? కొన్నాళ్లు పని సేసుకున్నాక [అ]డుగుతాను కాని, ఇయ్యాలే అడుక్కుంటానా?"

"యెవ్వరూ అడక్క, తెల్సిందా? మన పనేదో మనం ఏదో, అంతే. ఆ."

సీత మూతి మూడు వంకరలు తిప్పింది

"యెంతక్క............ పట్టు సీరలు, పిలక కోకలు, అద్దకంకోకలు, జరీ నైకలు - యెన్నో యెన్నో వుంటాయి కలోరికి. నా కోరి వదేయటం అరి కోలెక్కా?"

తనలో తాను అనుకున్నట్లు అనుకున్నది.

[ఉ]న్నగా పవ్వుకుని వూ[రు]కున్నాడు వెంకడు.

"[చూ]సుకో. పని యెంత బాగా సేసి మెప్పిస్తావో అమ్మగారిని, [అం]క నువ్వే వుండిపో మని అంటారు."

దీనికీ వెంకడు మాట్లాడలేదు. [ఇ]వంతిని సమీపించారు.


"ఓలమ్మో అమ్మ. గిమ్మోంట కిటికీలంతంత అందాలపై గుడ్డ వేసారు. ఇక అమ్మగారి బట్టలెంత గొప్పగుంటాయో." అనుకున్నది సీత లోపలికెళ్తూ.

## 5

"అదేటి మావా. రెండ్రోజుల్నుంచి పనిలోకి వస్తన్నాను, నాకు అమ్మగారి అగపళ్లేదింత దాకా?"

సీత ప్రశ్నకు ఆశ్చర్యంగ జూచాడు వెంకడు,

"సెయ్యాల్సిన పని వంట అయ్యంగా, మరోడు — యెవడూ యెవడాడా - పేరు




రాదు......"

"బేరర్ అంటారు, భోజనాలు వడ్డిస్తూ తిరుగుతుంటాడు ఆదేనా?"

"ఆ. అదీ - ఆళ్ళే సెప్తారు నాకు సెయ్యాల్సిన పని. అమ్మగారిని సూడే లేదు."

"ఏడిసేవు లే, మొన్న కార్లో అమ్మగారూ, అయ్యగారూ రాలేదూ? తోటలో వున్న మనమందరం లేసి నిలబడ్డాం!"

"ఆ ?" ఆలోచించసాగింది సీత,

"నిన్న సాయంత్రం ఇంటిముంగల సెట్ల కింద కూకోని టీ తాగలేదటే అమ్మగారూ, అయ్యగోరూ స్నేహితులూ....?"

"సీ నాకేం కల్లు లేవనుకోని యెటకార మాడతన్నావా? ఆలంతా మొగోలేగా? అమ్మగారెక్కడున్నారూ?"

"తెలివి తక్కువ మొగమా?" పడిపడి నవ్వాడు వెంకడు.

"అమ్మగారు డ్రెస్సులో వున్నారు. డ్రెస్సు."

"అంటే?"

"అంటేనా? ఈ రోజుల్లో ఆడోరూ మొగోరిలాగే బూటూ పాంటూ ఏసుకుంటన్నరు ఈ పట్టణాల్లో, సినేమాల్లో జూడ్డం లేదూ? అటగ. నువ్వుబొత్తిగ పల్లెటూరి మొకానివి."

"మరి అమ్మగోరు సినేమా అమ్మాయి కాదుగందే?"

"సీసీ. అందుకే పల్లెటూరి దానవన్నాను, లోకం సూసి తెలుసుకో. ఆరు గొప్పోరు. అందుకు పెపంచకంలోవున్న అన్ని రకాల డ్రెస్సులూ ఏసుకుంటరు. నిన్న నీలం "సూటు ఏసుకోలేదూ ఆరే అమ్మగారు."

"ఆఁ!" సీత చేతివేళ్ళు బుగ్గలమీదా కనుపాపల చూపు వెంకడిపైనా నిలచిపోయాయి.

"మరిజుట్టో? జెడేసుకోరా?"

"లేదు, దర్జాగా క్రాపులే ఆరు గూడా"

"ఏటోమరి? నేనొచ్చి ఈ పట్నం నెలే గద అయ్యింది. నాకేటి తెలుసు?"

"ఆఆ నీకు తెలిపిందల్లా నీ పల్లెటూరు పొలాలూ, సెరువూ అంతే. మరి సూస్కో నిన్ను పట్నం తీసుకొచ్చాను!" గర్వంగా అన్నాడు. "ఇక్కడెన్ని ఇంతలూ, యిసే సాలూ?"

సీత నీరస పడిపోయింది.

"అసలమ్మగారు సీరలే కట్టరా?"


"సీ, ఎదవగోల, సీర సీర! ఆరేటన్నా పాతకాలపోరేటి. పది గజాల సీర సుట్టబెట్టుకోడానికి? అప్పుడప్పుడు మనసైతే నాజూకుగా కట్టుకుంటరు."

ఆనాటినుంచీ సీత పరిశీలనగా చూడడం ప్రారంభించింది అందరినీ.

'నిజమే ఇక్కడ తానామంది ఆడోరు లాగులూ, సొక్కాలూ తొడిగి తిరుగుతున్నరు. ఆ ఏసం దోరం నుంచి సూసే తాను ఆళ్ల మొగళ్ళనుకోని తల ఒంచుకు నడిసేది ఇన్నాళ్లుగా.'

తన అజ్ఞానానికి తానే నవ్వుకొంది.

'బాబోయ్! నాకేమీ తెల్దు గనక ఎవరితో ఎక్కువ మాటాడకూడదు. నవ్వుతుంటారు




నా అగ్గేనం సూపి.'

## 6

తోమి తెచ్చిన గిన్నెలను వాటి వాటి స్థానాలలో బీర్వాలలో పేర్చుతోన్న సీత ఉలికిపడింది ప్రక్క హాలులో మేడమెట్ల మీదినుండి పరుగులా వినవచ్చిన చప్పుడికి.

మరు క్షణంలో ఇంటి యజమానురాలు ఆ వంటగదిలో అడుగిడింది.

"అయ్యర్" అని గట్టిగా పిలుస్తూ.

పొడూగ్గా పైనుంచి కిందకి ఒక బుర ఖాలాగా గులాబి రంగు గుడ్డ అమ్మగారి ఒంటిమీద. పల్చ పల్చగా వున్నది. అబ్బ సిగ్గేస్త లేదూ?"

"అయ్యర్ రాలేదండమ్మా. నేనే ఆ పనీ చూస్తున్నాను." బేరర్ విన్నవించు కుంటున్నాడు.

"ఇంతసేపా అయితే మాత్రం బెడ్ కాఫీ తీసుకురా,"

"చిత్తం"

వచ్చినంత వేగంగానూ వెళ్ళిపోతూ ఆగి అడిగింది, "ఈమేనా క్రొత్త పని మనిషి?"

"ఔనండమ్మా"

"ఏయ్, నువ్వు తీసుకురా పైకి కాఫీ"

ఆమె వెళ్ళిన వైపే చూస్తూండి పోయింది సీత.

జెడ ఏసుకోకున్నా, పువ్వులూ గట్రా గలూ ఎట్టుకోపోయినా ఎంతందం గున్నా రమ్మగారు? ఆమె ఒక్కో మెట్టూ ఎక్కు తూంటే ఆ గులాబి రంగు బట్ట ఎంత అందంగా కదులుతున్నాదో.

"ఏయ్, ఏంటా మైకం? ఇంద కాఫీ తీసుకెల్లు మేడ మీదకి."

బేరర్ ఇచ్చిన ట్రే చేతులతో పట్టు కొని ఒక్కో మెట్టూ ఎక్కుతూన్న సీతకు స్వర్గం చేరుతూన్నంత సంతోషంగా వున్నది. అబ్బ, మెట్లమీది తివాచీ ఎంత మెత్తగా వున్నది.

పైకి జేరిన ఆమెకు కనులు తిరిగినట్లే అయ్యింది.

అమ్మగారి పడగ్గది తెరలు ఎంత మెత్తగా వున్నాయి.

అబ్బో! నేలమీద తివాచీ ఎంత గొప్పగా వున్నది.

నేను తగిలితే ఇయ్యన్నీ మాసి పోత యేమో? మాసి పోయిన తన ముతక చీర ను భయంగా దిగులుగా చూచుకున్నది సీత.

"ఏమిటాలస్యం? త్వరగా యిలా తీసు కురా."

అమ్మగారి అదలింపుతో ఉలికిపడి మంచం దగ్గఱగా తీసుకెళ్ళి టేబిల్ మీద వుంచింది.

అయ్యగారు తువ్వాలుతో ముఖం తుడు చుకుంటూ బాత్‌రూం నుంచి వచ్చి మంచం మీద కూర్చున్నారు.

"ఎవరీ కొత్త పిల్ల?" అంటూ అల్మైరా దగ్గరున్న భార్యను అడిగారు.

"వెంకడి పెళ్ళాం" అంటూ ఆమె కూడా వచ్చి అయ్యగారి సరసన కూర్చుని కాఫీ కలపడంలో విమగ్నమైంది.

ఆమె వదలి వచ్చిన అల్మైరాను ఆశ్చ ర్యంగా చూస్తోంది సీత.

రకరకాల రంగుల బట్టలు వేళ్ళాడు తున్నాయి. అందులో కావీ చీర మాత్రం వొకటైనా కన్పడటం లేదు.

"వెళ్ళమను ఇకదాన్ని బయటికు."

అయ్యగారి గొంతు చికాకుగా అన డంతో సీత పరధ్యాన్నం నుండి తేరుకొని ఖంగారుగా చూచింది.

"ఏమిటే అలా చూస్తున్నావు?" అమ్మగారి ప్రశ్న.

"అమ్మా.... అమ్మగారండీ...."

"ఏమిటే?"

"నాకో కోక యిప్పించండమ్మా."

ఎలా అడిగిందో తెలియదుగానీ ధైర్యం గానే అడిగానని తనను తాను అభినందిం చుకుంది సీత.

"కోక! కోక ఏమిటి?" యజమాను రాలు భర్తను అడిగింది.

అతడు పకపకా నవ్వాడు.

విపరీతంగా నవ్వుతున్నాడు.

గాభరా పట్టిన సీత గబగబా దిగి వచ్చే సింది.

ఆ నవ్వుకు కారణం ఏమిటో?

"కోక అన్నమాటే అర్థమవడం లేదా యమ్మకు: చిత్రం!

"అవునే మరి. కోకేది? సీరె అన లేవూ?" అని అయ్యగారి కంటె అధిక స్థాయిలో నవ్వాడు వెంకడు ఆరాత్రి అంతా

"కోకంటేనే తెలీని అమ్మ నాకేం కోక ఇస్తాదిలే. పాలు వంబరం!" నిరాశ పలికింది సీత గొంతులో.

"పోవే అమ్మగారు తొడిగే గానే ఒక టిత్తారు. ఏమకో! ఎలాగుంటావే సీతా నువ్వా బట్టల్లో?" మరింత నవ్వసాగాడు.

"సాలూరుకో, వంబరం, నీ, సిగ్గులేక అయ్య తొడుక్కుంటావా నేను? సామిగాని ఆ యమ్మగారు సీరకడితే ఎలాగుంటాదం టావు? సూడాలనుంది."


"బాగుందే, నీకు నిలువు సీర గావాల న్నది కూడ మఱిచిపోయి ఆ యమ్మ సీర సింగారం ఉబలాటంతో వచ్చావన్నమాట! బలే!"

అభరుకు సీత నిరీక్షణ రెండు నెలల అనంతరం ఫలించింది.

ఆ రోజు ఇంట ఏదో గొప్ప విందు.

గొప్ప గొప్పోరంతా ఖరీదైన కార్లల్లో

ఖరీదైన దుస్తుల్లో దిగారు.
మెగిలిపోయే బట్టలు, న. లు.
అయితే మొగ బాబులం కా విందుగా సూటూ బూటూ ఏసుకునా రు గానీ ఆడో రిలో శానామంది.
ఏటో ఒంటినిండా బట్టే దు.
అమ్మగారేనే లాంటి (సు్సలు సాల మంది ఏశేరు: ఆయిదారు రు పెద్ద పెద వయసు అమ్మగోర్లు మా ం దగ దగ మెరిపి పోతువ్నట్టువ ఐ గార పువ్వల సీరలు కట్టుకువ్నారు. ఏ ళ నున్నదో-తన యజమానురాలు గార సీర సింగా రింటుకువ్నారు.
తనికితీరా ెండు కళ ూ విప్పార్చి చూటుకొంది సీత తన అ: మ్మగార్ని.
"ఊ హూ:"
అసంతృప్తిగా మూ గింది దాని మనసు.
అమ్మగార పీరనిండా బ ంగారం పూలు లతలు, ఐకే పీలంటంగు, ంచి బంగారు నగలు పెవ్వంతా సేతులకు, మిల మిల మెర్సిపోయే గొడసు మెడ .
కాపీ కాపీ......... సీర అందం కట్టలేదు. ఆయేవమే వప్పలే ప, యెంచేత?
కమ్మమూసి తెరసేతోప ముఫ్ఫైసార్లు జారిపోయే బల్లి పమిట బు ం మీద, బిగ కేసి మెక్కడి కక్కడ బం ఖానాలో పెట్ట బడిన కు చై కై. ంలు ంగుల ముగమూ, పెదాలూ, ఆ స్వట్టు- ఏదీ ఆవలు అమ్మగోరు జాకీటు ఏసుకున్నారా! ఏం అంత సిన్న పీలిక కట్టుగువ్నరు పావం? రవికకు పేతులే యా? మంచి సై కేను కొనాలనిలవ్నది మరసిపోనారా పావం?
ఓ: లేదు. ఇదే ఓ పై కే కాబోలు: మనో వాలగై దుగురమ్మల ఏసం గూడా అట్టనే వువ్నది:
సిందు యిలా మునియా నే అలా చీర విప్పి గిరవాటేసి వల్సటి నో చుట్టబెట్టు కువ్న అమ్మగారు సీతను పిలిచారు తన గదిలోనికి.
"చీర మడత పెట్టి లో: ల పెట్టు."
మెత్తమెత్తగా- మెరిసిపో తూ అందంగా వువ్న ఆ చీరను చిన్నమ తగా మార్చి వార్డ్‌రోబ్‌లో పర్దుటూ త ఆ బీరువా సంతనూ విస్మయంగా న పి డీ రా




చూ ంది. ఇంకా అనేక దుస్తులున్నాయి కానీ చీరలేమీ కన్పించవేం?
ల్కనీలో కూర్చుని తన ముఖ్య స్నే తులిద్దరితో కబుర్లు చెబుతూన్న అమ్మగారు అంటోంది-
'అబ్బ. న్యూసెన్స్. చీర విప్పిపారే శాక ప్రాణం హాయిగా వున్నది. ఆలెండు గం లూ మతిపోయింది."
'అబ్బ, నాకూ అంతే, పెళ్ళిచీరలు రెండా కాక వో అరడజను చీరలుమాత్రమే వునా యి. అయినా యెపు తప్ప కట్టను" అం ంది స్నేహితురాలొకామె.
'బాబోయ్. అరడజను చీరలే,దండగ, పెం చీరా, ఈనాటి చీరా మినహా నాకు చీర లేవు. అబ్బ- సుఖం వుండదా మా సదారి చీరలలో," అంటోంది అమ్మ గారు.
"అబ్బ, కొందరి వో పి క చూ స్తే ఆశ్చ ర్యమేస్తుంది. ఇంతపొడుగు పమిటా మో తులవరకూ బ్లౌజూ- బుట్టబొమ్మల్లా, యెలా బ్రతుకుతారో అగ్గిగజాల చీరలు చుట్ట ్టుకొని, చీరకడితే నరకంలా వుం ంది నాకు," అన్నారు మఅలా పక పకా నవ్వుతూ.
ల తిరిగిపోయింది అంతావింటూన్న సీతకి,
్నహితులను సాగనంపి వచ్చిన అమ్మగారు వంటిమీదపల్చటిగౌను స్టాండు మీద విసరి అండర్‌వేర్స్‌తో మంచం మీద వాలారు.

పాము కుబుసంలాంటి తెరను గింటుకుని బయటకు నడచిన సీత తెరనూ, కాలి క్రింది మెత్తటి పూర్వంవలె అపురూపంగా చూడలే
'అమ్మగారు బట్టలు కట్టుకోరు అమ్మగారింటి గుమ్మాలూ, కిటికీలూ అన్నీ బట్టలను కప్పుకొంటాయి:' కొంది అమాయకంగా.

## భిన్నత్వం

ఆకాశపు శ్మశానంలో
సమాధులు నక్షత్రాలు-
అనంతమైన బూడిద రాసిలో
మెరుస్తున్న దుఃఖపు దీవులు-
చల్లని మంటల్లో
కాలుతున్న చంద్రుడి శవంనుండి
తెల్లని మేఘాల పొగ-
గగనం మృత్యు గీతం
భూమి జీవ సంకేతం
రెండింటి మధ్యా తిరుగుతున్న
గాలి జీవితం-
సూర్యుడు పొడుచు కొచ్చిన పగ
ఆశలే రేపుతుంది-
నైరాశ్యం లాంటి చీకటి
ఎంత త్వరపడాలో చెబుతుంది-

శైల కుమార్